కల్యాణ వేదిక కలేనా..!

నాలుగేళ్లుగా నిలిచిన పనులు

- నిధుల కొరతే కారణం అంటున్న అధికారులు

తూప్రాన్: పేదలు–మధ్యతరగతి కుటుంబాలపై భారం తగ్గించాలనే ఉద్దేశంతో మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో కల్యాణ వేదికలు నిర్మించేందుకు రూ.కోటి నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో మండల కేంద్రం లోని ప్రభుత్వ స్థలాల్లో అందరికీ అందుబాటులో ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టాలని కార్యాచరణ చేపట్టారు. తూప్రాన్ జనాభాకు అనుగుణంగా అన్ని హంగులతో కూడిన నిర్మాణానికి నాలుగేళ్ల క్రితం నిధులను మంజూరు చేశారు. పట్టణ సమీపంలోని డబుల్ బెడ్రూం కాలనీ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మించేందుకు 2021 సెప్టెంబర్ 22న మాజీ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. అయితే పనులు ప్రారంభించిన అధి కారులు బేస్మిట్ వరకు పనులు పూర్తి చేసి వదిలే సారు. ఈ విషయంలో అప్పట్లో పలుమార్లు గడా (గజ్వేల్ నియోజక వర్గ అభివృద్ధి అధి కారి) పలుమార్లు అధికారులతో సమీక్ష, సమావేశాలు నిర్వహించారు. అయినా పనులు 'ఎక్కడ వేసిన గొం గళి అక్కడే'అనే చం దంగా నిలిచిపో యాయి.

పేద ప్రజలపై భారం

ప్రస్తుతం సామాన్య ప్రజలు శుభకా ర్యాలు చేసుకోవా లంటే ఫంక్షన్ హాళ్లకే పెద్దమొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. పట్టణం లో సుమారు 15 వరకు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లు ఉన్నాయి. నిర్వాహకులు పెళ్లిళ్ల సీజన్ ఆసరాగా చేసుకొని అమాంతం ధరలు పెంచేస్తున్నారు. ఒక్కో హాల్‌కు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు అద్దె చెల్లించాల్సి వస్తుందని పేద ప్రజలు వాపోతున్నారు. అయినా తప్పని పరిస్థితుల్లో పెళ్లిళ్లు చేయాల్సి వస్తుందని, ఇందుకోసం అప్పులు చేయక తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం, అధి కారులు స్పందించి పేదలు–మధ్యతరగతి కుటుం బాలకు అనువుగా ఉండే విధంగా కల్యాణ వేదికల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి అందుబా టులోకి తీసుకురావాలని కోరుతున్నారు.



శంకుస్థాపన చేసిన శిలాఫలకం



బేస్మెంట్ స్థాయిలోనే నిలిచిన నిర్మాణ పనులు

నిధుల కొరత వల్లే..

ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అప్పట్లో ప్రభుత్వం రూ. కోటి మంజూరు చేసింది. పనులు ప్రారంభించాం. బేస్‌మెంట్ లెవెల్ వరకు పనులు జరిగాయి. కానీ బిల్లులు రాలేదు. దీంతో సదరు కాంట్రా క్టర్ పనులు నిలిపివేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరు కాగానే ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తిచేస్తాం.

– మధుసూదన్, పంచాయతీరాజ్ ఏఈ, తూప్రాన్

క్లుప్తంగా

సఖి సేవలపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

రామాయంపేట(మెదక్): బేటీ పడావో– బేటీ బచావో కార్యక్రమం ప్రారంభమై 10 ఏళ్లు గడి చిన సందర్భంగా గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామని మహిళా శిశు సంక్షేమశాఖ, మిషన్ శక్తి మహిళా సాధికారిత కేంద్రం ప్రతినిధి నాగరాణి పేర్కొన్నారు. గురు వారం డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలు రుతుక్రమం లో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ఆమె వివరించారు. జెండర్ స్పెషలిస్టు కవిత సఖి కార్యక్రమం విధి విధానాల గురించి అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి మధుకర్, చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధులు మంజుల, రమేశ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

విజేతకు నగదు బహుమతి



విజేత జట్టుకు నగదు అందజేస్తున్న వెంకట్ గౌడ్

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పోతం శెట్టిపల్లిలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్–3 పోటీ గురువారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో విజేతగా నిలిచిన జట్టుకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు వెంకట్ గౌడ్ రూ.25వేల నగదును అందజేశారు. యువ కులు చెడుమార్గం వైపు వెళ్లకుండా చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో దుర్గేశ్, రామకష్ణ, విజయ్ తది తరులు పాల్గొన్నారు.

బస్సులు నిలపండి..

శివ్వంపేట(నర్సాపూర్): రిక్వెస్ట్ బస్‌స్టాప్‌ల వద్ద ఆర్‌టీసీ బస్సులు నిలిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు. చండీ గ్రామ శివారులో ఓ ఫంక్షన్‌హాల్ దగ్గర రిక్వెస్ట్ బస్‌స్టాప్ వద్ద పలువురు ప్రయాణికులు తూప్రాన్ వెళ్లేందుకు నిలిచిఉండగా బస్సు ఆప కుండా వెళ్లడంతో ఇతర వాహనాల్లో వెళ్లి బస్సు డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగారు.

వంట సామగ్రి చోరీ

శివ్వంపేట(నర్సాపూర్): మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన వంట సామగ్రి చోరీ జరిగిందని కార్మికురాలు నాగమణి గురు వారం వాపోయారు. ఆమె మాట్లాడుతూ గతం లో శివ్వంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు మధ్యాహ్న భోజనం వండేందుకు సొం తంగా వంట సామగ్రి కొనుగోలు చేశా మన్నారు. కొన్నాళ్ల నుంచి అక్షయ పాత్ర ద్వారా భోజనం సరఫరా చేస్తుండడంతో వంట సామగ్రి పాఠశాలలోని ఓ గదిలో భద్రపర చామని చెప్పారు. అయితే నాలుగు రోజుల క్రితం గదిలోని వంట సామగ్రిని చూస్తే అం దులోని చాలావరకు చోరీ జరిగినట్లు గుర్తిం చామని చెప్పారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

కొల్చారం(నర్సాపూర్): మండలంలో శుక్ర వారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు విద్యుత్ సరఫరాలో అం తరాయం ఉంటుందని ట్రాన్స్ కో ఏఈ మహ మూద్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. కౌడిపల్లి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

మొగి పురుగుతో వరి పంటకు నష్టం

మెదక్ కలెక్టరేట్: మొగి పురుగుతో వరి పంటకు నష్టం వాటిల్లుతుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరీ అన్నారు. గురువారం జిల్లా కేం ద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో మాట్లాడారు. రైతులు వేసిన వరి నాటుకు మొగి పురుగు సోకి పంటను నాశనం చేస్తుందన్నారు. పంటను ఎలా కాపాడుకోవాలో తెలియక రైతులు ఆం దోళనకు గురవుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని వ్యవసాయ అధికారులు అవగాహన సద స్సులు నిర్వహించి నివారణకు తగు సూచనలు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నర్సింలు, సత్యం పాల్గొన్నారు.

దూడను హతమార్చిన చిరుత

రామాయంపేట(మెదక్): మండలంలోని లక్ష్మా పూర్ శివారులో బుధవారం రాత్రి దాసరి ఎల్లయ్య అనే రైతుకు చెందిన లేగ దూడను చిరుత హతమార్చింది. రోజూ మాదిరిగానే ఎల్లయ్య తన పశువులను వ్యవసాయ బోరు వద్ద ఉంచి ఇంటికి వచ్చాడు. ఉదయం వెళ్లి చూడగా, లేగ దూడ మృతి చెంది కనిపించింది. అక్కడికి సమీపంలో చిరుత పాదముద్రలు చూసిన ఎల్లయ్య ఈవిషయమై అటవీశాఖ అధి కారులకు సమాచారం అందించారు. ఈమేరకు ఆశాఖ అధికారులు సంఘటనా స్థలిని సంద ర్శించారు.

రిజర్వేషన్లకు అనుగుణంగా ఎన్నికలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వం నిర్ణయిం చిన రిజర్వేషన్లకు అనుగుణంగా ఎన్నికలు జరుగుతాయని ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా అన్నారు. అఖిలపక్ష నాయకులతో గురు వారం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల నిర్వ హణకు చేపట్టాల్సిన అంశాల గురించి పార్టీల నాయకులతో చర్చించారు. మండల వ్యాప్తం గా ఉన్న 37 గ్రామ పంచాయతీల్లో 34,366 మంది ఓటర్లు ఉన్నారని, 12 ఎంపీటీసీలకు మండలంలోని అన్ని పంచాయతీల్లో పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుతో పాటు అవసరం ఉన్న చోట్లలో రెండు నుంచి మూడు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

అభ్యంతరాలుంటే చెప్పండి

వెల్దుర్తి(తూప్రాన్): జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజ కవర్గం, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికల ముసాయిదా జాబితాలో మార్పులు, చేర్పులుంటే సూచనలు చేయాలని మాసాయిపేట ఇన్‌చార్జి ఎంపీడీఓ విఘ్నేశ్వర్ కోరారు. ఈ మేరకు గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించినట్లు తెలిపారు. మండ లంలో 13 గ్రామ పంచాయతీల పరిధిలో అచ్చం పేట, మాసాయిపేట–1, మాసాయిపేట–2, పోత న్‌పల్లి, కొప్పులపల్లి ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 11,947 మంది ఓటర్లు, 24 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని వివరించారు. సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్, నాయకులు సిద్ధిరాములు గౌడ్, కృష్ణారెడ్డి, నాగరాజు హాజరయ్యారు.



సమావేశానికి హాజరైన నాయకులు

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

ఎంపీడీఓ నాగేశ్వర్

శివ్వంపేట(నర్సాపూర్): ఎన్నికల సిబ్బంది నిష్పక్ష పాతంగా విధులు నిర్వహించాలని ఎంపీడీఓ నాగే శ్వర్ సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల నిర్వహణపై స్టేజ్–2 అధికారులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కౌటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక, చాలెంజ్, టెండర్ ఓట్ల లెక్కింపు తదితర అంశాల గురించి ఆర్‌పీలు వివరించారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా నిర్వహ ణకు సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్ర మంలో ఎంఈఓ బుచ్చనాయక్, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఆర్‌పీలు ప్రసన్నకుమార్, లక్ష్మీనారాయణ, హరి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ నాగేశ్వర్

నిబంధనలు తప్పనిసరి

నర్సాపూర్: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబం ధనలు సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని స్థానిక ఆర్‌డీఓ మహిపాల్ సూచించారు. నియోజకవర్గం లోని నర్సాపూర్, కొల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్ మండలాలకు చెందిన స్థానిక సంస్థల ఎన్నికల స్టేజ్ 2 అధికారులకు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వంతుల వారీగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధ నలు పాటిస్తూ ఎన్నికలు నిర్వహించాలని, నిష్పక్ష పాతంగా వ్యవహరించాలన్నారు. ఎంపీడీఓ మధు లత, డీఎల్‌పీఓ సాయిబాబా పాల్గొన్నారు.

రుచికరమైన భోజనాన్ని వడ్డించాలి

ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్ రూరల్: నాణ్యమైన నిత్యావసర సరుకు లతో రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని గురు కుల పాఠశాల సిబ్బందికి ఎమ్మెల్యే సునీతారెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం నర్సాపూర్ మండలం నారాయణపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, సరుకులు, కూరగాయలు, బియ్యాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థు లతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన మెనూ ప్రకారం విద్యార్థు లకు భోజనం వడ్డించాలన్నారు. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి జాతర

మండలంలోని లింగాపూర్ అటవీ ప్రాంతంలో వెల సిన శ్రీ గండ బేరుండ లక్ష్మీనరసింహస్వామి జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా జాతర కమిటీ సభ్యులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరం

మెదక్‌జోన్: ఆర్థిక అక్షరాస్యత ద్వారానే మహిళా సాధికారిత సాధ్యమౌతుందని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఎఫ్‌టీసీసీఐ) డైరెక్టర్ అంకిత్ బట్నాగర్ అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు. మూడు నెలలుగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్, మహిళా సాధి కారత విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఇస్రో, ఎస్ఎస్ఐఎల్ సౌజన్యంతో నిర్వహి స్తున్న 'సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫైనాన్సియల్ లీటరసి' ముగింపు సమావేశంలో విద్యార్థు లకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కోర్సు ద్వారా మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకా శాలు మెండుగా ఉన్నాయని, స్వయం ఉపాధి రంగాలలో స్థిరపడవచ్చన్నారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్, ఎఫ్‌టీ సీసీఐ రిసోర్స్ పర్సన్ షేక్‌సుభాని తదిత రులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



బిచ్యా (ఫైల్)

చేగుంట(తూప్రాన్): ఆస్పత్రికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన వ్యక్తి అదృ శ్యమైన సంఘటన చేకుంటలో చోటు చేసుకుంది. ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి కథనం ప్రకారం.. కసాన్‌పల్లి తండాకు చెం దిన కెతావత్ బిచ్యా ఈనెల 8న చేగుంట ఆస్పత్రికి వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుం బ సభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. బిచ్యా కుమా రుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

తూప్రాన్: గ్రామ పంచాయతీ ఎన్నికలను అధికారులు సజావుగా నిర్వహించాలని ఆర్డీఓ జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురు వారం మున్సిపల్ సమావేశ మందిరంలో డివిజన్ పరిధిలోని మనోహరాబాద్, నార్సింగ్, మాసాయిపేట, వెల్దుర్తి, చేగుంట, తూప్రాన్, మండలాలకు చెందిన స్టేజ్– 2 రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలు అను మానాలను నివృత్తి చేశారు.

తండాలో తాగునీటి సమస్య

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఎండాకాలం ప్రారంభం లోనే తాగునీటి కోసం తండావాసులు తల్లడిల్లు తున్నారు. చిలప్‌చెడ్ మండలం బద్రియా తండా పంచాయతీ పరిధిలోని బంజరానగర్ తండాలోని పలు గిరిజనుల కుటుంబాలకు తాగునీరు సక్రమం గా సరఫరా కావడం లేదు. దీంతో వారు బోరు బావులను ఆశ్రయించాల్సి వస్తోంది. గురువారం పలువురు గిరిజన మహిళలు మాట్లాడుతూ సం క్రాంతి పండుగ నుంచి తాగునీరు సక్రమంగా సర ఫరా కావడం లేదన్నారు. తాగునీటి కోసం వ్యవ సాయ పొలాలు, బోరుబావుల చుట్టూ తిరుగుతు న్నామని, పనులు మానుకుని నీటి కోసం అష్టక ష్టాలు పడుతున్నామని వాపోయారు. ఈ విష యమై పంచాయతీ కార్యదర్శి మోహన్‌ను అడిగితే పంచాయతీలో నిధులు లేవని, దాతలు ముందుకు వస్తే ప్రత్యామ్నాయం ఆలోచిస్తానని సమాధానమి చ్చాడన్నారు. సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను ఉపరిష్కరించాలని కోరారు.



వ్యవసాయ బోరు వద్ద గుమిగూడిన గిరిజన మహిళలు

అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ మండల పరి ధిలోని రాయిన్‌పల్లి శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను సీజ్ చేసినట్లు మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు గురువారం తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు వాగులో నుంచి ఇసుకను తీసు కువచ్చి డంప్‌చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. దాదాపు రూ.3లక్షల వరకు విలువ గల ఇసుకను సీజ్ చేసి అక్కడి నుంచి మెదక్ తహసీల్దార్ కార్యాల యానికి తరలించినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక నిల్వ, రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



ఇసుక డంప్‌ను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

రోడ్డుకు అడ్డుగా ట్రాక్టర్ నిలిపి నిరసన

జీపీ వర్కర్లకు 9 నెలలుగా అందని వేతనాలు

కౌడిపల్లి(నర్సాపూర్): వేతనాలు రావడంలేదని పం చాయతీ కార్మికులు పంచాయతీ ట్రాక్టర్‌ను రోడ్డుకు అడ్డుగా నిలిపి నిరసన తెలిపారు. ఈ ఘటన మండలం పరిధిలోని కుషన్‌గడ్డతండాలో గురు వారం చోటుచేసుకుంది. పంచాయతీలో మల్టీప ర్పస్ కార్మికులుగా బోజ్యా, రమేశ్ విధులు నిర్వహి స్తున్నారు. అయితే వారికి 9 నెలలుగా వేతనాలు అందడంలేదు. ఎన్ని మార్లు అడిగినా ఫలితం లేకుండా పోయింది. దీంతో కార్మికులు గురువారం పంచాయతీ ట్రాక్టర్‌ను రోడ్డుకు అడ్డుగా నిలిపి నిర సన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అధికా రులు వారికి సర్దిచెప్పారు. దీంతో కార్మికులు ట్రాక్ట ర్‌ను తొలగించి విధులకు హాజరయ్యారు. తమకు త్వరగా బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రేణు కను వివరణ కోరగా 9 నెలలుగా వేతనాలు అందక పోవడం వాస్తవమేనన్నారు. సమస్యను మండల, జిల్లా అధికారులకు తెలిపానని చెప్పారు.



కార్మికులు నిలిపిన ట్రాక్టర్

భయం వద్దు.. శ్రద్ధగా చదవండి

ఎస్ఐ రంజిత్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యార్థులు భయం వీడి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఐ రంజిత్‌రెడ్డి అన్నారు. మండలంలోని తునికి వద్ద గల ఎంజేపీ బీసీ బాలుర కళాశాలలో గురువారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఐ రంజిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనం తరం ప్రిన్సిపాల్ హరిబాబు మాట్లాడుతూ చదువు తోనే సమాజంలో హోదా, గుర్తింపు లభిస్తుంద న్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుష్మ, వార్డెన్ లక్ష్మణ్, లెక్చరర్లు, ఉపాధ్యాయుల, విద్యా ర్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ రంజిత్‌రెడ్డి

ఉత్సాహంగా స్వయం పాలన



ఉపాధ్యాయులతో విద్యార్థులు

కౌడిపల్లి(నర్సాపూర్): స్థానిక బాలికల ఉన్నత పాఠ శాలలో విద్యార్థినులు స్వయం పరిపాలన దినోత్స వాన్ని గురువారం ఉత్సాహంగా జరుపుకున్నారు. కలెక్టర్‌గా ఎస్.సంధ్య, డీఈఓగా నుస్రత్, ఎంఈ ఓగా ప్రణవి, హెచ్‌ఎంగా బి.సంధ్యతోపాటు పలు వురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. హెచ్‌ఎం సాజిద్‌అలి, ఉపాధ్యా యులు పర్యవేక్షించి ప్రతిభ కనబర్చిన వారికి బహు మతులు అందజేశారు.

దుర్గామాతకు బోనాలు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రాంపూ ర్‌లో పెద్దమ్మ తల్లి నాలుగో వార్షికోత్సవాలు గురు వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామదేవతలకు భక్తులు బోనాల ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో అధిక సం ఖ్యలో భక్తులు పాల్గొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పోత రాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



బోనాలతో తరలివస్తున్న భక్తులు

సంక్షిప్త వార్తలు

◆ సరైన పత్రాలు అందజేయాలి

పెద్దశంకరంపేట(మెదక్): సరిన్న పత్రాలు లేని వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చా మని, ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొని వచ్చి వాహనాలను తీసుకెళ్లాలని వాహనదారులకు ఎస్ఐ శంకర్ సూచించారు. గురువారం ఆయన మాట్లా డుతూ.. పోలీస్‌స్టేషన్‌లో ఒక బైక్, నాలుగు ఆటోలు ఉన్నాయని, వీటికి సంబంధించిన డాక్యుమెం ట్స్‌ను యజమానులు అందజేసి తీసుకెళ్లాలన్నారు. ఇతర వివరాలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్ర దించాలన్నారు.

◆ నగరుల సమస్యలు పట్టని ప్రభుత్వం

రామాయంపేట(మెదక్): నాగర్‌కర్నూల్‌లో ఈనెల 16న నిర్వహించనున్న సగర శంఖారావం కార్యక్ర మానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో సగరులు తర లిరావాలని సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేశ్ పిలుపునిచ్చారు. సగరుల హక్కుల సాధనకై గళం విప్పకపోతే నష్టపోతామని హెచ్చరిం చారు. ప్రభుత్వ ఆదరణ కరువై సగరులు కష్టాల్లో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు.

◆ ప్రజాపాలన పేరిట మోసం

చిన్నశంకరంపేట(మెదక్): రాష్ట్రంలో పేరుకే ప్రజా పాలన తప్పితే అంత ప్రజా వ్యతిరేక పాలన కొన సాగుతుందని నార్సింగి మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబు విమర్శించారు. గురువారం నార్సింగిలో విలేక రులతో మాట్లాడుతూ.. ప్రజాపాలన పేరిట ప్రజ లను మోసం చేస్తున్నారని అన్నారు. ఒక్క పథకం కూడా సవ్యంగా అమలు కావడం లేదన్నారు. ఇప్ప టికీ రైతులందరికీ రైతుభరోసా డబ్బులు పడడం లేదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూపతిరాజు, మాజీ సర్పంచ్ మల్లేశం ఉన్నారు.

◆ ఉచిత వైద్య శిబిరం

మనోహరబాద్(తూప్రాన్): మండలంలోని రంగా యిపల్లి, చెట్లగౌరారం గ్రామాల్లో గురువారం ఎం ఎస్ అగర్వాల్ పరిశ్రమ సౌజన్యంతో మెడినోవా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ వైద్య శిబిరంలో 150 మందికి వైద్య పరీ క్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగర్వాల్ పరిశ్రమ జీఎం నిశాంత్, ప్రతినిధులు, రాజ్‌కుమార్, పాపా, మెడి నోవా ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

◆ హోటల్ యజమానికి జరిమానా

తూప్రాన్: హోటల్‌లో నాసిరకం వంటకాలు అంది స్తున్న యాజమానికి మున్సిపల్ అధికారులు గురు వారం రూ.10 వేల జరిమానా విధించారు. వివ రాలు ఇలా.. పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న రాఘవేంద్ర రెస్టారెంట్‌లో దుర్వాసన వస్తున్న టిఫిన్‌లు వినియోగదారులకు అందజేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులు అందాయి. స్పందించిన మున్సిపల్ అధికారులు హోటల్‌లో తనిఖీలు నిర్వహించారు. దుర్వాసన వస్తుండడం తో యాజమానికి రూ.10 వేల జరిమానా విధించి నట్లు మున్సిపల్ మేనేజర్ రఘువరన్, శానిటరీ ఇన్ స్పెక్టర్ భాస్కర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

◆ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నేడు బంద్

రామాయంపేట(మెదక్): ఎస్సీ వర్గీకరణను వ్యతిరే కిస్తూ మాల మహానాడు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం రామాయంపేట పట్టణ బంద్‌కు మాల మహానాడు, అంబేద్కర్ యువజన సంఘాలు పిలు పునిచ్చాయి. అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు వెం కటి, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఆర్గనైజర్ గిరి తదిత రులు గురువారం మాట్లాడుతూ.. బంద్‌ను జయ ప్రదం చేయడానికి వ్యాపారవర్గాలు, హోటళ్ల యజ మానులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

◆ రేపు సంత్ సేవాలాల్ జయంతి

నర్సాపూర్: సంత్ సేవాలాల్ జయంతిని విజయ వంతం చేయాలని స్థానిక ఆర్‌డీఓ మహిపాల్ కోరారు. గురువారం సాయంత్రం తన కార్యాల యంలో బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం, బంజారా సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. సంఘాల నాయకులు సామ్యానా యక్, రాంచందర్, సురేశ్, రవికుమార్, బంజారా భేరి సంఘం అధ్యక్షుడు ధన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

◆ పది విద్యార్థులకు కిట్ల పంపిణీ

తూప్రాన్: హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలు ర–బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 30 మంది అనాథ–సింగిల్ పేరెంట్ విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష కిట్లు అంద జేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మూడే రవినాయక్ మాట్లాడుతూ.. తమ ట్రస్ట్ ద్వారా దాత ఎ.స్వప్న (అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ) సహకారంతో పరీక్ష కిట్లు, వార్షిక పరీక్ష ఫీజులను పంపిణీ చేసినట్లు తెలిపారు.